ప్రజాశక్తి

గురువారం 24 అక్టోబర్ 2024   8 పేజీలు

గుంటూరు   పల్నాడు

ఆక్రందనల నడుమ అంత్యక్రియలు

- సహన మృతదేహాన్ని చూసి తల్లిడిల్లిన కుటుంబ సభ్యులు
- రూ.50లక్షల పరిహారం ఇవ్వాలని సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-తెనాలి, గుంటూరు

తమ కుమార్తెను బతికించుకునేందుకు ఆ కుటుంబం చేసిన ప్రయత్నం ఫలించలేదు. చేతికి అంది వచ్చిన కుమార్తె మృతితో కుటుంబం తల్లడిల్లిపోయింది. మూడ్రోజులు ఆసుపత్రిలో నరకయాతన అనుభవించి ప్రాణాలు విడిచిన మధిర సహన(25) మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోధించారు. ఈనెల 19న ప్రియుడు రాగి నవీన్ చేతిలో గాయపడి మంగళవారం సాయంత్ర గుంటూరులోని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో తుదిశ్వాస విడిచిన సహన మృతదేహం బుధవారం రాత్రి తెనాలిలోని ఆమె స్వగృహానికి చేరుకుంది. మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు, బంధు మిత్రులు దిక్కులు పిక్కటిల్లేలా విలపించారు. మృతదేహం అంబులెన్స్‌లో తెనాలి వస్తున్న సమాచారం తెలుసుకున్న జైభీమ్ నాయకులు, స్థానిక యువకులు పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. సహన కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. అంబులెన్స్‌తో పాటు సహన

▶ 2లో

సహన మృతదేహం వద్ద నివాళు లర్పిస్తున్న మంత్రి మనోహర్

సహనా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

సహనా కుటుంబానికి జగన్ పరామర్శ

అత్యాచార ఘటనలపై ప్రభుత్వం స్పందించట్లేదని విమర్శ - పోలీసుల వైఫల్యంతో గందరగోళం

ప్రజాశక్తి-గుంటూరు

దారుణమైన భౌతిక, లైంగిక దాడికి గురై జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన తెనాలికి చెందిన మధిర సహానా కుటుంబాన్ని వైసిపి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రతిపక్ష వైసిపి తరపున రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. తొలుత జగన్ హెలీకాప్టర్ ద్వారా గుంటూరు పోలీసు పెరేడ్‌గ్రౌండ్‌కు చేరుకొని అక్కడి నుండి కాన్వాయ్‌లో జిజిహెచ్ మార్చురీకి వచ్చి బాధితురాలి భౌతికకాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంత దారుణమైన పరిస్థితి ఉందో ఈ ఘటనను చూస్తే అర్థం అవుతుందన్నారు. శాంతి భద్రతుల దిగాజారాయన్నారు. నేడు చేసినవాడు మనవాడైతే చాలు, వాడు ఏం చేసినా ఫరవాలేదు, కవరప్ చేయడానికి, దొంగ కేసులు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం రెడీగా ఉందన్న సంకేతం ప్రభుత్వం ఇస్తోందని విమర్శించారు. ఇంత దయనీయమైన ఘటన జరిగినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. తప్పు చేసింది ఎవరైనా చట్టానికి అతీతం కాదన్నారు. నేను ఇక్కడికి వస్తున్నానని తెలిసి టిడిపికి చెందిన ఆలపాటి రాజా వచ్చినట్లు తెలిసిందని, తెనాలి ఎమ్మెల్యేగానీ, మరే ప్రభుత్వ నాయకుడూ రాలేదని అన్నారు. హోంమంత్రి అసలే స్పందించలేదన్నారు. రాష్ట్రంలో ఇంత దారుణమైన పరిస్థితులు ఉంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవట్లేదన్నారు. రెడ్‌బుక్ పాలన జరుగుతోందని, టిడిపి వారు ఏ తప్పు చేసినా, మీరు చేయండి, మేము వెనకేసుకొస్తాం మీకేమి జరగనివ్వం అని చంద్రబాబు దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో దిశ యాప్ ద్వారా 10 నిముషాల్లో పోలీసులు వచ్చేవారని, ఆ యాప్‌ను 1.56 కోట్ల మంది ఫోన్లలో డౌన్‌లోడ్ చేయించామని, ఆపదలో ఉన్న వారు ఎస్ఓఎస్ బటన్ నొక్కినా, ఐదు సార్లు ఫోన్ ఊపితే చాలు వెంటనే వారికి పోలీసుల నుండి ఫోన్ వచ్చేదని, వారు ఫోన్ ఎత్తకపోతే 10 నిముషాల్లో పోలీసులు

▶ 2లో

జిజిహెచ్‌లో మీడియాతో మాట్లాడుతున్న జగన్

ఎపిఎస్పీఎఫ్‌లోకి మహిళలు

- బలోపేతానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్న హోం మంత్రి అనిత
- క్రీడల్లో విజేతలకు బహుమతులు ప్రదానం

అంగన్వాడీలను దూషించినందుకు మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడుపై కేసు

ప్రజాశక్తి - వినుకొండ

మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై కోర్టు ఆదేశాల మేరకు వినుకొండ పోలీసులు కేసు నమోదు చేశారు. గతేడాది డిసెంబర్‌లో అంగన్వాడీల సమ్మె సందర్భంగా ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన వారిని దూషించడం, దౌర్జన్యం చేశారని సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి పోలీసులకు చేసినా పట్టించుకోని నేపథ్యంలో ఉన్నతాధికారులకూ ఫిర్యాదు చేశారు. అయినా ఫలితం లేని నేపథ్యంలో వినుకొండ న్యాయస్థానంలో ఫిర్యాదు చేశారు. దీంతో కోర్టు ఆదేశాలతో గతనెల 23న వినుకొండ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారని సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి తెలిపారు.

అతిసార లక్షణాలతో విద్యార్థి మృతి

మరో 10 మంది వరకు ఆస్పత్రి పాలు

వార్త మెయిన్‌లో

ప్రాక్టికల్స్‌లో అవకతవకలపై విచారణ

పే.2



క్లాప్ ఆటో డ్రైవర్ల సమ్మె ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్-ఎస్ చెంగయ్య అన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్ల రెండు నెలల వేతనాలు చెల్లించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ క్లాస్ ఆటో డ్రైవర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ మంగళగిరి కార్యాలయం ఎదుట బుధవారం ఆటో డ్రైవర్లు నిరవధిక సమ్మె శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. చెంగయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ చాలీచాలని వేతనాలతో క్లాప్ డ్రైవర్లుగా పనిచేస్తున్నారని, రెండు నెలలుగా కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రూ.12,500కే పనిచేస్తున్నా సక్రమంగాచెల్లించడం లేదని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వై.కమలాకర్, ఎం.బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ మాట్లాడారు. క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు రవి, మణి, నాని, సతీష్, శివ, యోహాన్, కృష్ణ, సాయి పాల్గొన్నారు.

వైద్యమిత్రల సమ్మె నోటీసు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా: వైద్య ఆరోగ్య శాఖకు అనుబంధంగా ఉంటూ గౌరవ వేతనంతో విశేష సేవలు అందిస్తున్న మాకు కనీస వేతనాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పల్నాడు జిల్లా వైద్య మిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ జి.చంద్రశేఖర్‌కు బుధవారం సమ్మె నోటీసు, వినతిపత్రం అందజేశారు. జిల్లా వైద్య మిత్ర అసోసియేషన్ అధ్యక్షులు సాయిబాబు రాజు మాట్లాడుతూ 17 ఏళ్లుగా వైద్యమిత్రాలుగా పని చేస్తున్నప్పటికీ ఇప్పటికీ రూ.15 వేలు వేతనమని కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఒక క్యాడర్ లేదని ఆవేదన వ్యక్తంచేశారు. సంక్షేమ పథకాలు ఇవ్వాలని ప్రజాప్రతినిధులను అధికారులను కలిసి విన్నవించినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరించని నేపథ్యంలో ఈ నెల 29 నుండి సమ్మెలోకి వెళ్తున్నట్లు తెలిపారు. 17 ఏళ్ల అనుభవాన్ని పరిగణలోకి తీసుకొని వైద్యమిత్రాలను కాంట్రాక్టు విధానంలో చేర్చి, కనీస వేతనం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కె.అప్పారావు, సుధాకర్, శివనాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీనివాసరావు, బాజిబాబు పాల్గొన్నారు.

రాజధాని రైతులకు వారంలో రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి - తుళ్లూరు: రాజధాని అమరావతికి భూ సమీకరణ పథకంలో భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లకు వారంలోగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసేలా ఏర్పాట్లు చేశామని సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ చెప్పారు. లాటరీలో ప్లాటు పొందిన లబ్ధిదారులకు కాంపిటెంట్ అథారిటీ అధికారులు ఎక్కడా అంతరాయం లేకుండా రిజిస్ట్రేషన్ చేస్తారని చెప్పారు. గతంలో రిటర్నబుల్ ప్లాట్లు అందుకోని రైతులకు బుధవారం విజయవాడ సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయంలో ఈ-లాటరీ నిర్వహించారు. లాటరీకి హాజరైన రైతులకు అదనపు కమిషనర్ నేతత్వంలో ఆన్లైన్ ర్యాండమ్ సిస్టమ్ ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్లకు తొలుత ట్రైల్‌రన్ వేసి తరువాత ప్రత్యక్ష లాటరీ ప్రక్రియను చేపట్టారు. 23 మంది రైతులకు 68 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు పత్రాలను అందజేశారు. వీరికి వారంలో రిజిస్ట్రేషన్లు పూర్తిచేస్తామన్నారు. అమరావతిలోని ఎల్పీఎస్ లే అవుట్లకు మౌలిక సదుపాయాల పనులు డిసెంబరు నుంచి ప్రారంభమవుతాయన్నారు. ప్లాటు అందుకున్న రైతులకు సిఆర్‌డిఎ జిఐఎస్ బృందం ఆయా గ్రామాల మ్యాప్‌ల ద్వారా కేటాయింపబడిన ప్లాటు ప్రదేశాన్ని వివరించారు.

ఎపిఎస్పీఎఫ్‌లోకి మహిళలు

- బలోపేతానికి ప్రణాళికలు రూపొంది స్తున్నామన్న హోం మంత్రి అనిత
- క్రీడల్లో విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

సమాజంలో పోలీసు వ్యవస్థ అంటే ఒక భయం ఉండేదని నేడు ఆ భయం వీడి భద్రత వైపు సమాజం నడుస్తుందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా మూడ్రోజులుగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఏపీఎస్పిఎఫ్) 33వ వార్షిక క్రీడలలు బుధవారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ పోలీస్ విధి అంటేనే 24/7 అనే నినాదం ఉంటుందని ప్రజల, ప్రభుత్వాల, ధన, మాన, ప్రాణాలు రక్షించడమే ధ్యేయంగా పనిచేస్తారని అన్నారు. పోలీస్ వ్యవస్థ ఒత్తిడితో కూడుకున్న వ్యవస్థన్నారు. హోంగార్డు నుంచి ఐపీఎస్ వరకు ప్రతి వ్యవస్థలో, ప్రతి హోదాలో వారి వారి శ్రమ అనిర్వచనీయమని చెప్పారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అంటేనే ఒక గౌరవం ఉందన్నారు. ఇటీవల విజయవాడకు వచ్చిన వరదలకు ఎస్పిఎఫ్ వ్యవస్థ నిరంతరం నిద్రాహారాలు మాని శ్రమించారని తెలిపారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌ను బలోపేతం చేస్తామని, మహిళలను కూడా తెచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. వీరికి సంబంధించి శాశ్వత భవనాల ఏర్పాటు, శిక్షణ ప్రాంతాలకు సహాయ సహకారాలు అందించేందుకు సహకారం అందిస్తామన్నారు. అనంతరం విజేతలకు టోపీలను అందజేశారు. ఐజిలు డాక్టర్ త్రివిక్రమ్‌వర్మ, రామిరెడ్డి, వర్సిటీ వీసీ కె.గంగాధరరావు, రిజిస్ట్రార్ జి.సింహాచలం పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మహిళల రక్షణ అంటూ జగన్మోహన్‌రెడ్డి లేని చట్టాన్ని పేర్కొంటున్నారని హోంమంత్రి అనిత విలేకర్లతో వ్యాఖ్యానించారు.

కండ్లకుంట ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వెల్దుర్తి: మండలంలోని కండ్లకుంట ఎ.పి.మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇంటర్నేషనల్ స్పెల్ బీ పోటీల్లో ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ జి.సుమంత్ బుధవారం తెలిపారు. దుబాయ్‌కి చెందినగేమా ఎడ్యుకేషన్ టెక్నాలజీ పంపిన ప్రశంసా పత్రాలు, ట్రోఫీలను విద్యార్థులకు అందచేశారు. మొత్తం 51 మంది విద్యార్థులు పాల్గొనగా 27 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పి.దీక్ష, వి.ఏసుబాబు, పి.వసంత, వి.సంపత్ నాయక్ ఎక్కువ మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను ప్రోత్సాహిస్తున్న ఉపాధ్యాయులు ఎన్.సుజాత, జిసౌజన్యను త్రేకంగా అభినందించారు.

చైల్డ్ రైట్ యాక్ట్‌పై అవగాహన

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల ఇంటెల్ పబ్లిక్ స్కూల్ నందు బుధవారం చైల్డ్ రైట్ యాక్ట్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపల్ కోనూరు రాణి విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు వ్యక్తిగత భద్రత పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైల్వే చైల్డ్ ప్రొటెక్షన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098పై అవగాహన ప్రాముఖ్యతపై వివరించారు. పిల్లలకు వారికి ఉన్న హక్కుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ప్రమాదం తలెత్తినప్పుడు స్పందించే విధానం గురించి చెప్పారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల వల్ల మానసిక ధైర్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పలువురు రైల్వే అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాక్టికల్స్‌లో అవకతవకలపై విచారణ

ప్రజాశక్తి- మాచర్ల

ప్రాక్టికల్స్ వాల్యుయేషన్‌లో స్థానిక శ్రీకాసుబ్రహ్మానందరెడ్డి డిగ్రీ కళాశాల సిబ్బంది అవకతవకులకు పాల్పడ్డారని స్టేట్ కమిషన్‌కు పలువురు విద్యార్థులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కాలేజీలో ఆర్‌జెడి పి.కళావతి బుధవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలకు చెందిన డిగ్రీ విద్యార్థులు సబ్జెక్టులలో మెరుగైన ఫలితాలు సాధించినా ప్రాక్టికల్స్‌లో మాత్రం తమను ఉద్దేశపూర్వకంగా క్వాలిఫైడ్ కాకుండా సిబ్బంది చేస్తున్నారంటూ ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ విషయంపై విద్యార్థులను విచారించగా గతంలో కూడా ఇలా పలుమార్లు జరిగిందని చెప్పారన్నారు. అంతేకాకుండా కళాశాలలో మరుగుదొడ్లు అశుభ్రంగా ఉన్నాయని, పిచ్చి మొక్కలు పెరిగి విషసర్పాలు సంచరిస్తున్నట్లు ఫిర్యాదు అందిందన్నారు. పూర్వ విద్యార్థుల నుండి నిధులు వసూలు చేసి దుర్వినియోగానికి పాల్పడినట్టు, ప్రతి ఏడాది పరీక్షా హాల్ టికెట్ల సమయంలో కట్టవలసిన చలానా రుసుము కంటే అదనపు వసూళ్లకు కళాశాల సిబ్బంది పాల్పడుతున్నట్టు వస్తున్న ఆరోపనలపై విలేకర్లు ప్రశ్నించగా ఆ ఫిర్యాదులేమీ తకు అందలేదన్నారు. అందిన ఫిర్యాదులపై నివేదికను రాష్ట్ర కమిషన్‌కు పంపనున్నట్లు చెప్పారు.

తెనాలిలో మృతదేహాన్ని తరలిస్తున్న అంబులెన్స్‌తో పాటు నిరసన ర్యాలీ చేస్తున్న స్థానికులు

తెనాలిలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

ఆక్రందనల నడుమ అంత్యక్రియలు

ఇంటి వరకూ నిరసన ర్యాలీ కొనసాగింది. సహన మృతదేహానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్‌తో పాటు, సబ్ కలెక్టర్ సంజనా సింహ, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, కమిషనర్ బి.శేషన్న నివాళు లర్పించారు. బాధిత కుటుంబాన్ని అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులు పరామర్శించారు. అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల పరిహారం సరికాదని, దీనిని మరింత పెంచాలన్నారు. ప్రభుత్వం తరఫున ఇంటిస్థలం కేటాయించి, గృహనిర్మాణం చేపట్టాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు ఆర్‌వి నరశింహారావు, దయా రమాదేవి, నాయకులు షేక్ హుస్సేన్‌వలి, ఎవిఎన్ కుమారి ఉన్నారు. ఇదిలా ఉండగా సహానా మృతికి కారణమైన నవీన్‌ను కఠినంగా శిక్షించాలని, ఆమె కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తరపున రూ.10 లక్షలు, వైసిపి నేత జగన్‌మోహన్‌రెడ్డి రూ.10 లక్షలు అందజేశారని అయితే ఆ పరిహారం బాధిత కుటుంబానికి చాలదన్నారు. సిపిఎం ప్రతినిధి బృందం జిజిహెచ్ వద్ద మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చింది. నవీన్‌ను విచారించి చట్ట ప్రకారం తగిన విధంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. ఇటీవల కాలంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరుగుతున్నాయని, ప్రభుత్వం స్పందించి తగు చర్యలు చేపట్టాలన్నారు. సహాన కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నా రాయణ, కె.నళినీకాంత్, నాయకులు కె.నాగేశ్వరరావు, బి.సూరిబాబు, వై.కృష్ణకాంత్ తదితరులున్నారు.

సహానా కుటుంబానికి జగన్ పరామర్శ

అక్కడికి వచ్చే వారని వివరించారు. ఎన్నడూ లేనివిధంగా వైసిపి ప్రభుత్వంలో 18 దిశ పోలీస్ స్టేషన్లు, ప్రత్యేకంగా 13 పోక్సో కోర్టుల, 12 మహిళా కోర్టులు, ప్రతి జిల్లాలో ప్రత్యేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, 900 బైక్‌లు, 163 బొలేరో వాహనాలు కేటాయించామన్నారు. దిశ యాప్ అంత చక్కగా పని చేస్తున్న పరిస్థితుల్లో ఏకంగా అత్యుత్తమ పోలీసింగ్‌లో జాతీయ స్థాయిలో దిశ యాప్‌కు 19 అవార్డులు వచ్చాయన్నారు. అటువంటి యాప్‌ను లోకేష్, హోం మంత్రి కాల్చేశాడనిన్నారు. మరోవైపు అక్క చెల్లెమ్మలకు బడులు తెరిచే నాటికి ఇస్తామన్న అమ్మఒడి ఇవ్వలేదని, అధికారంలోకి వచ్చిన వెంటనే 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.18 వేలు ఇస్తామని ఇవ్వలేదని అన్నారు. పొదుపు సంఘాలకు మా ప్రభుత్వంలో సున్నా వడ్డీ ప్రతి ఏప్రిల్‌లో కట్టే వాళ్లమని, అది కూడా పూర్తిగా ఎగ్గొట్టేశారని విమర్శించారు. మహిళలను అన్ని రకాలుగా చంద్రబాబు ప్రభుత్వం మోసం చేసిందన్నారు. జరుగుతున్న ఘటనలకు క్షమాపణ చెప్పాలని, ప్రతి బాధితుడి వద్దకు మంత్రులను పంపించి, రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇస్తూ, మళ్లీ ఇలాంటివి జరగనివ్వము అని చెప్పి లెంపలు వేసుకోవాలని, లేకపోతే చంద్రబాబు చరిత్రహీనుడు అవుతాడని దుయ్యబట్టారు. బాధితురాలి కుటుంబానికి పూర్తి అండగా ఉంటామన్నారు. జగన్‌వెంట మాజీ మంత్రులు విడదల రజని, మేరుగ నాగార్జున, వైసిపి నాయకులు వై.వి.సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీలు తలసిల రఘురాం, అప్పిరెడ్డి, వి.కళ్యాణి, చంద్రగిరి ఏసురత్నం, మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యేలు కోనా రఘుపతి, అన్నాబత్తుని శివకుమార్, మేయర్ కావటి మనోహర్‌నాయుడు, మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులున్నారు.

ఏర్పాట్లలో పోలీసుల వైఫల్యం..

జగన్ రాకతో జిజిహెచ్ వద్ద వైసిపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రి వద్ద గుమిగూడారు. ఆసుపత్రి ప్రాంగణంలోని మార్చురు వద్ద పోలీసులు తగిన ముందుస్తు రక్షణ ఏర్పాట్లు చేయకపోవటంతో కార్యకర్తలు కాన్వాయ్‌పైకి వచ్చేశారు. జగన్‌తోపాటు మార్చురీలోకి కూడా కార్యకర్తలు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు బలవంతంగా వారిని అదుపు చేయాల్సి వచ్చింది. కార్యకర్తలను ప్రధాన గేటు దాటి ఆసుపత్రిలోకి, ముఖ్యంగా ముందుగా నిర్దేశించిన పరామర్శ ప్రాంతం వద్దకు అనుమతి ఇవ్వటంతో పరిస్థితి చేయిదాటింది. పర్యటన ఆద్యంతరం కార్యకర్తల నినాదాలతో ఆసుపత్రి ప్రాంగణం హోరెత్తి రోగులు అసౌకర్యానికి గురయ్యారు. అత్యవసర ద్వారా వద్ద రద్దీ ఏర్పడటంతో రోగులు ఇబ్బంది పడ్డారు. దీంతో పోలీసుల తీరుపై విమర్శలు వచ్చాయి.

మంగళగిరికి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి

మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన మంగళగిరి ప్రజారోగ్య వేదిక, వంద పడకల సమగ్ర ఆసుపత్రి సాధన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ప్రజలు ఆకాంక్ష తీరనుంది. దీనికి కారణమైన మంత్రి నారా లోకేష్‌ను మంగళగిరి ప్రజలు అభినందిస్తున్నారు. మంగళగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తీసుకురావాలని ప్రజా ఆరోగ్య వేదిక, వంద పడకల సమగ్ర ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కింది. మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా నిర్మాణం చేయాలని నిధులు మంజూరు చేయడం, రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం జరిగింది. ప్రజా ఆరోగ్య వేదిక, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. మంగళగిరి టిడిపి ఎమ్మెల్యే డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వర రావు హాయంలో 1986లో టిడిపి వ్యవస్థాపకులు ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రికి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంఎస్ఎస్ హాయంలోనే ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభమైయింది. 2000 సంవత్సరం నుండి ఆస్పత్రిలో ఒకే ఒక డాక్టర్ ఉండి పనిచేస్తున్నారు. అప్పటినుండి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటం ప్రారంభమయ్యింది పోరాట ఫలితంగా రాష్ట్ర మంత్రివర్గం ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ఆమోదం తెలియ జేయడం పట్ల హర్షం వ్యక్తం చేసూ ఆసుపత్రి ఆవరణలో కేక్ కట్ చేశారు. ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, సహాయ సహకారాలతో అప్పటినుండి అధికారి యంత్రాంగాన్ని కలిసి వినపత్రాలు ఇచ్చామన్నారు. 2014 నుండి 2019 మధ్యలో రూ. లక్షలను ఆనాటి టిడిపి ప్రభుత్వం మంజూరు చేయడంతో కొంత వరకు పనులు జరిగాయన్నారు. ఈ క్రమంలో ఆస్పత్రి స్థలంలో కాంప్లెక్స్ కట్టాలని ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కోర్టుకు వెళ్లి ఆ జీవోను రద్దు చేయించడం జరిగిందని అన్నారు. ఈ నేపధ్యంలో 2024 ఎన్నికలకు ముందు నారా లోకేష్ మంగళగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి స్థానంలో 100 పడకల ఆసుపత్రి తీసుకువస్తామని మంగళగిరి ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చారు. గెలిచిన నారా లోకేష్ 4 నెలల కాలంలోనే మంగళగిరి ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చారని అన్నారు. త్వరలో మంత్రి నారా లోకేష్ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధనలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సహకరించాయని తెలిపారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు అందు బాటులోకి వస్తే పైసా ఖర్చు లేకుండా పేదవారికి నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు డాక్టర్ ఎం వంశీకృష్ణ, ఎం నాగేశ్వరావు, నన్నపనేని నాగేశ్వరావు, వల్లభనేని వాణి, దామర్ల నాగమణి, ఏ జయరాజు, ఎం గోవర్ధన్ రావు, ఎస్ బాలకృష్ణ, వివి ప్రసాద్, వి వెంకటేశ్వరరావు, ప్రసాద్ వివిధ ప్రజా సంఘాల నాయకులు జెవి రాఘవులు, పి బాలకృష్ణ, ఎస్ఎస్ చంగయ్య, వై కమలాకర్, ఎం బాలాజీ, ఎం రవి, ఎస్ గణేష్, టిడిపి నాయకులు జి ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కేక్ కట్ చేస్తున్న ప్రజారోగ్య వేదిక నాయకులు

డాక్టర్ రామ్‌నాథ్ ను సత్కరిస్తున్న యాజమాన్యం

ఇంజనీర్లు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

వివిఐటి విజన్-2047 సదస్సులో డాక్టర్ రామ్‌నాథ్

ప్రజాశక్తి - తెనాలి

ఇంజనీర్లు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్ఫర్మేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ రామనాథ్ వెలమాటి అన్నారు. బుధవారం నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల (వివిఐటి) లో నిర్వహించిన విజన్ 2047 సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్నాయని, వాటిని అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న 25 సంవత్సరాలు దేశ అభివృద్ధిలో కీలకమన్నారు. విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని న్నారు. నూతన ఆవిష్కరణలు చేపట్టలన్నారు. యువత వ్యాపార వేత్తలుగా ఎదగటానికి విజన్ 2047 ప్రణాళిక ప్రభుత్వం రూపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌నాథ్‌ను, శాఖమూరి శ్రీనివాసప్రసాద్‌ను కళాశాల యాజమాన్యం సత్కరించారు. కార్యక్రమంలో చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, సూర్యదేవర బదరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్ శేషన్న

పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ బి శేషన్న బుధవారం పరిశీలించారు. వార్డు పర్యటనలో భాగంగా పట్టణంలోని మూడవ వార్డులో ఆయన పర్యటించారు. కార్మికులు చేస్తున్న ఇంటింటి చెత్త సేకరణ, రోడ్ల వెంట చెత్తను తొలగించడం, సైడ్ డ్రెయిన్లలో వ్యర్థాలను తొలగించంటం వంటి పనులను పరిశీలించి, కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా పారిశుధ్యం మెరుగుకు సహకరించాలన్నారు. వ్యర్థాలను చెత్త సేకరణ కార్మికులకు అందించాలన్నారు. ఆయన వెంట శానిటరి ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటరీ సెక్రటరీ ఉన్నారు.

శిక్షణకు హాజరైన ప్రధానోపాధ్యాయులు

ప్రధానోపాధ్యాయులకు వెబ్ ఎక్స్ శిక్షణ

ప్రజాశక్తి - తెనాలి

కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ప్రభుత్వ, ఇతర మేనేజ్మెంట్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వెబ్ ఎక్స్ శిక్షణ నిర్వహించారు. మండల విద్యాధికారి డాక్టర్ ఎం లక్ష్మినారాయణ అధ్యక్షతన పురపాలక సంఘ కౌన్సిల్ హాల్లో బుధవారం నిర్వహించిన శిక్షణలో ప్రధానంగా కాంప్లెక్స్ రీ-ఆర్గనైజేషన్, అపార్, పేరెంట్ - టీచర్ మీటింగ్, మరికొన్ని ముఖ్యమైన విద్యాపరమైన విషయాలను చర్చించారు . కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

9 మంది జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - నూజండ్ల

మండలంలోని పువ్వాడ పంచాయతీ కొత్తపాలెంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో గురువారం తెల్లవారు జామున పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ. 1,31, 300 నగదు, 3 ద్విచక్ర వాహనాలు, 6 ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఐనఓలు ఎస్ఐ బివి కృష్ణారావు తెలిపారు.

శాంతించిన కృష్ణమ్మ

ప్రజాశక్తి -తాడేపల్లి : గత రెండు రోజుల నుండి ప్రకాశం బ్యారేజీ వద్ద కు అధికంగా చేరి న వర్షపు నీరు బుధవారం నాటికి శాంతించింది. ప్రకాశం బ్యారేజ్ వద్దకు 25 వేల క్యూసెక్కుల వరకు నీరు వరద నీరు వచ్చి చేరుతుందని ప్రకాశం బ్యారేజ్ ఏ ఈ రాజేష్ తెలిపారు. 21 750 క్యూసెక్కులు నీటిని సముద్రంలోకి వెళుతున్నట్లు చెప్పారు. కష్ణ పశ్చిమ డెల్టా, తూర్పు డెల్టా, బందరు, రై వి కాలువలకు 12, 880 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

రైల్వేకు సంబంధించిన రాగి వైరు చోరీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : రైల్వే విద్యుత్‌లైన్లకు ఉపయోగించే రాగి వైరును దుండగులు చోరీ చేశారు. సత్తెనపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న టవర్ కార్ షెడ్ లో ఉన్న రూ.50వేలు విలువగల సుమారు 30 కేజీల రాగి వైరును గుర్తు తెలియని దొంగలు మంగళవారం రాత్రి అపహరించుకు పోయారు. రైల్వే అధికారులు ఆర్పీఎఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుంటూరు నుంచి వచ్చిన ఆర్పీఎఫ్ పోలీసులు విచారణ చేపట్టారు. దొంగలు అపహరించుకు పోయారా, లేక మరేదైన కారణమా అనే కోణంలో ఆర్‌పిఎఫ్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

సర్టిఫికెట్స్ పోయినవి

గద్దె మాధవి D/o రత్నం అను నేను 18-10-2024 న నరసరావుపేట మొదటి రైల్వే గేట్ వద్ద గల పోస్ట్ ఆఫీస్ వద్ద నుండి ఆటో లో రామిరెడ్డి పేట కి వెళుండగా దారి మధ్యలో బ్యాగ్ ఎక్కడో మిస్ అయింది అందులో నా టెన్త్ మరియు ఇంటర్ మార్కులిస్ట్స్ & టెన్త్ ఇంటర్ టీసీలు కూడ ఉన్నాయి. కావున ఎవరికైనా సర్టిఫికెట్స్ దొరికిన వారు సెల్ no : 9121138991 కి ఫోన్ చేయవలసిందిగా కోరుతున్నాము.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, ఉద్దండ రాయునిపాలెం గ్రామమునకు చెందిన పులి నాగరాజు S/o పెద్ద లాజరు(లేటు) అను నా తాలూకు మందడం సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా మందడం గ్రామ తాలూకు సర్వే నెంబర్ 362 లో గల ఏపీ సీఆర్డీఏ ప్లాన్ దాఖలా టౌన్ షిప్ నెం-17, సెక్టార్ నెం-142, కాలనీ నెం-616, బ్లాకు నెం-2095, ప్లాటు నెం-11, ప్లాటు ఉప వర్గము-H5 రుగా చ.గ.180 లు స్థిరాస్థి ఖాళీ వాణిజ్య ప్లాటు స్థలమునకు సంబంధించిన తాలూకు ద.నెం 814/2021 (మందడం SRO) రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజును తీసుకొని ఉద్దండ్రాయునిపాలెం గ్రామము నుండి తుళ్ళూరు మండల రెవెన్యూ కార్యాలయం కు వాహనము పై వచ్చు చుండగా మార్గ మధ్యలో సదరు దస్తావేజు ఒరిజినల్ ఎక్కడో పడిపోయినది. ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబరు 9573056839 కు తెలియపరచవలసిందిగా మనవి.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ తాళ్ళూరి రవిశంకర్ దిగువ షెడ్యూల్ ఆస్తికి యజమాని. దిగువ షెడ్యూల్ ఆస్తిని గుర్రం పారిజాతం అను ఆమె నా క్లయింట్ కి దాన దస్తావేజు నెం.1838/2011 ది16-03-2011 ద్వారా ట్రాన్స్ఫర్ చేసినారు. ఈ దిగువ షెడ్యూల్ ఆస్తి నా క్లయింట్ యొక్క ఆధీనములో ఉన్నది. సదరు స్థలాన్ని శ్రీ ముప్పాళ్ల శ్రీనివాసరావు అనే అతను ఆక్రమించుటకు పలుమార్లు ప్రయత్నించినాడు. దానికి నా క్లయింట్ తాళ్ళూరి రవిశంకర్ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, గుంటూరు లో కేసు ఓ.యస్.నెం.151/2017 దఖలు చేసినారు. ఈ కేసు ఓ.యస్.నెం.151/2017 ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నది. ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని కొంత మంది ఆక్రమించి, నకిలీ పత్రాలు సృష్టించి, వేరేవారికి బదిలీ చేయుచున్నట్లుగా తెలిసింది. ఈ షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎవరికైనా క్రయవిక్రయాలు జరిపినను, నా క్లయింట్ తీసుకొనే చట్టబద్ధమైన చర్యలకు బాధ్యులు అవుతారని తెలియజేయుచున్నాము. ఈ స్థలాన్ని కొనుగోలు చేయవద్దని, కొనుగోలు చేస్తే వారి మీద చట్టరీత్య సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలియజేయుచున్నాము.

షెడ్యూల్

గుంటూరు డి., నల్లపాడు సబ్.డి.యిలాకా. లాల్ పురం గ్రామ పంచాయతీ పరిధిలోని, అంకిరెడ్డిపాలెం తాలూకు సర్వే నెం.252/Aలో గల చ.గ.406.56 లు గల ఖాళీ నివాస స్థలమునకు హద్దులు.

తూర్పు: వెలివెల్లి శివయ్య గారి భూమి హద్దు

దక్షిణం: భయ్యనప్రగడ రాధాకృష్ణ మూర్తి గారి భూమి హద్దు

పడమర: రోడ్డు హద్దు

ఉత్తరం: రోడ్డు హద్దు

ఈ హద్దుల మధ్య చ.గ.406.56లు గల ఖాళీ నివాస స్థలము.

ఇట్లు
నర్రా శ్రీనివాసరావు,
న్యాయవాది. హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్,
ప్లాట్ నెం.307-8, ఋషి వాలీ హోమ్స్,
టొబాకో బోర్డు ఎదురు, శ్రీనివాసరావుతోట,
గుంటూరు, గుంటూరు జిల్లా, ఫోన్ నెం.9440441488.

IN THE COURT OF THE MACT CUM XXV Addl Chief Judge City Civil Court AT: HYDERABAD, TELANGANA

O.P.NO 897 OF 2022

Between:
M. Sunitha & Others ...Petitioner
AND
Chithirala & Others ...Respondents

To,
1. Chithirala S/O: Venkata Adi krishna Age: 22 Years, Occ: Royal Enfied Rider, R/o: 6-3-252, SAP road, Narasaraopet, Guntur -522601 -R1

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M.V Act.

Please take notice that the above O.P. stands posted to **05-11-2024** for your appearance, you are required to appear before Hon'ble Court at 10: 30 am on the above date either in person or through an advocate, failing which the matter will be decided exparte

// BY ORDER OF THE COURT//
C. SATISH KUMAR REDDY
ADVOCATE
Plot No: 36/1#3-125/36 Shanthinagar Colony, Uppal, Hyderabad-39

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.P. No. 8/2024

Between:
Sri Akula Srinivasa Rao, S/o. Satyanarayana, resident of D.No. 102-5-437, Block No.5, S.T.B.L.Gated Community, Venkatadri Gardens, Bommuru, Rajamahendravaram Rural, East Godavari District and R.J.C.J.C.
...Petitinoer
AND
Vanemreddi Shyam Phani & Others
...Respondents

R-4: Parimi Pavan Kumar, S/o. Not known, male, Hindu, aged 36 years, Business, resident of D.No. 12-5-1/4, Prakash Nagar, near St. Anns High School, Narasarapet (P&M), Guntur District and narasaraopeta J.C.J.C.
4th...Respondent

పై నెంబరు పిటిషన్‌లో 4వ, రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **05-11-2024** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి ఎ.సునీల్
23-10-2024 అడ్వకేట్, రాజమండ్రి

పురపాలక సంఘ కార్యాలయము, తెనాలి

బహిరంగ వేలము నోటీసు

ఆర్.ఒ.సి.నెం.87/2022/ఎ1. తేది. 23-10-2024.

తెనాలి పురపాలక సంఘ పరిధిలోని దిగువ తెలిపిన షాపు రూములకు సంబంధించిన బహిరంగ వేలము నోటీసు ఈ క్రింద తెలియజేయబడిన విధముగా ది 26-10-2024 శనివారము ఉదయం గం.11.00 లకు పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరుగారిచే గాని వారి అనుమతి పొందిన మరి ఏ ఇతర అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

వ. నెం.	వేలం నిర్వహణ అంశము పేరు	ప్రారంభ ధరావత్తు (రూ)	దాఖలు చేయ వలసిన సాల్వెన్సీ
1	డాక్టర్ రావి రవీంద్రనాథ్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సు- షాపు నెం.9	10,000/-	1,00,000/-
2	శ్రీమతి ఇందిరాగాంధీ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపు నెం.7	10,000/-	1,00,000/-
3	డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్- షాపు నెం.27	10,000/-	1,00,000/-

వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా పై ప్రకటించిన విధముగా ధరావత్తు సొమ్ము, సాల్వెన్సీ ధ్రువపత్రము మరియు ఇ.సి. ధ్రువపత్రములు ముందుగా దాఖలుచేసి వేలములో పాల్గొనవలెను. సాల్వెన్సీ ధ్రువపత్రము లేనివారు సాల్వెన్సీ మొత్తమును నగదు రూపములో పురపాలక సంఘమునకు చెల్లించి పాటలో పాల్గొన వచ్చును. వేలం తేదీలు మార్పు చేయు విషయములో కమీషనర్ గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు రెవిన్యూ సెక్షన్ నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం॥ కమీషనరు
తెనాలి పురపాలక సంఘము

పోలీసుల త్యాగాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పట్టణ పోలీసులు బుధవారం నిర్వహించారు. అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పోలీస్ విరోచిత ఘటనలకు సంబంధించి చిత్రాన్ని స్థానిక సినిమాహాల్‌లో ప్రదర్శించారు. ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడే విధి నిర్వహణలో పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయరని చెప్పారు. పోలీసుల పని విధానాన్ని, వారు ఎదుర్కొనే కష్టాలను వివరించారు. పోలీస్‌స్టేషన్ నిర్వహణ, రికార్డులపైనా అవగాహన కల్పించారు. అమర జవాన్ల త్యాగలపై పలువురు విద్యార్థులు ప్రసంగించారు. ప్రశాంగించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సంధ్యారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కారంపూడి విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - కారంపూడి

బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెంలోని కెవిఆర్ అండ్ ఎంకెఆర్ కళాశాల మైదానంలో ఇటీవల జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా వాక్‌రేస్‌లో కారంపూడిలోని బిషప్ భాగ్యయ్య అండ్ జాన్ క్రిష్టిన జూనియర్ కాలేజ్ విద్యార్థి ప్రతిభ చూపాడు. అండర్-19 బాలుర విభాగం 5 కిలోమీటర్ల వాక్‌రేస్‌లో షేక్ గౌస్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. గౌస్‌ను కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ సిస్టర్ బినోమ, అధ్యాపకులు అభినందించారు.

సెల్‌ఫోన్ లైటుతో న్యాయమూర్తి తనిఖీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బిసి సంక్షేమ మహిళా కాలేజీ, పాఠశాల హాస్టల్స్‌ను సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ సి.హెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు బుధవారం రాత్రి తనిఖీ చేశారు. పట్టణంలోని వెంకటిపతి నగర్‌లోఉన్న బి.సి. కాలేజీ హాస్టల్‌ను రఘురాం నగర్‌లో ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. పరిసరాలను నిశితంగా పరిశీలించి విద్యార్థినులను అడిగి వారికి అందుతున్న సదుపాయాల గురించి తెలుసుకున్నారు. నాణ్యత కలిగిన ఆహార పదార్థాలను అందిస్తున్నారా? అని అడిగారు. విద్యుత్ కోత వల్ల విద్యుత్ సరఫరా లేకపోయినా సెల్‌ఫోన్ లైట్ వేసుకుని ఆహార పదార్థాలను తిని రుచి చూశారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది బి.ఎల్.కోటేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాని పాల్గొన్నారు.

హాస్టల్లో సెల్‌ఫోన్ వెలుతురులో భోజనం చేస్తున్న న్యాయమూర్తి

తొలగించడానికి వేధింపులు

టిడిపి నాయకులు, అధికారుల తీరుపై అంగన్వాడీల నిరసన

ప్రజాశక్తి - నూజెండ్ల

అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు మానుకోవాలని సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. అంగన్వాడీలను తొలగించేందుకు అధికార పార్టీ చేస్తున్న ప్రయత్నాన్ని ఖండిస్తూ నూజెండ్ల సెక్టార్ పరిధిలోని వర్కర్స్, హెల్పర్స్ బుధవారం నూజెండ్లలో నిరసన చేపట్టారు. మండలంలోని జెసి నగర్, గాంధీనగర్ అంగన్వాడీ వర్కర్, హెల్పర్ ఎ.లలిత కుమారి, బి.లక్ష్మి, టి.పోలేశ్వరిని తొలగించేందుకు టిడిపి నాయకులు వేధింపులు గురి చేస్తున్నారని తెలిపారు. గత ఎమ్మెల్యే మండలంలోని లింగంగుంట తండా అంగన్వాడి వర్కర్ అజితా బాయ్‌ని తొలగించగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు పోరాటం చేసి అడ్డుకున్నారని గుర్తు చేశారు. నాయకుల వత్తిళ్లకు లోనై సిడిపిఒ, సూపర్వైజర్లు షోకాస్ నోటీసులిచ్చి తొలగించే ప్రయత్నం చేయటం సరైనది కాదన్నారు. ఇకనైనా ఈ చర్యలు మానుకోవాలని కోరారు.

అటెండర్, నైట్ వాచ్‌మెన్ ఖాళీలను భర్తీ చేయండి

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

గురజాల డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న అటెండర్, నైట్‌వాచ్‌మెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్‌డిఒ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. బందగీ సాహెబ్ మాట్లాడుతూ డివిజన్‌లో 7 నైట్ వాచ్‌మెన్, 21 అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలని కోరారు. దీనికి అధికారి స్పందిస్తూ అన్ని మండలాల నుండి వివరాలు సేకరించి చర్యలు చేపడతామన్నారు. అనంతరం యూనియన్ గురజాల మండలం కమిటీ సమావేశం నిర్వహించారు. అధ్యక్షులుగా షేక్ ఇమావలి, ప్రధాన కార్యదర్శిగా ఏడుకొండలు, సహాయ కార్యదర్శిగా సత్యవతి, కోశాధికారిగా పిచ్చయ్య ఎన్నికయ్యారు. అనంతరం తహశీల్దార్‌ను కలిసి

సమావేశంలో నాయకులు, విఆర్ఎలు

సమస్యలను వివరించారు. పగటి పూట వేసే టర్మ్ డ్యూటీలను తొలగిస్తానని తహశీల్దార్ హామీనిచ్చారు. కార్యక్రమంలో నాయకులు అంజి, వెంకటేష్, కనకయ్య, సంతోషమ్మ, రాజారావు, విఆర్ఎలు పాల్గొన్నారు.

బడిలో అన్నం ఎందుకు తినడం లేదు..

- మధ్యాహ్న భోజన నిర్వాహకులు, విద్యార్థులను ప్రశ్నించిన పల్నాడు కలెక్టర్
- బ్రాహ్మణపల్లి జెడ్‌పి పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణబాబు హెచ్చరించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జెడ్‌పి పాఠశాలను కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని, తరగతి గదులను, పరిశరాలను, ఆర్‌వో ప్లాంట్‌ను, తాగునీటి వసతిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం స్టాక్‌ను పరిశీలించి పలు సూచనలిచ్చారు. భోజన రిజస్టర్ నందు 140 మంది విద్యార్థులు తక్కువగా ఉండటంతో పిల్లలు అన్నం ఎదుకు తినడం లేదని నిర్వాహకులను ప్రశ్నించారు. కొంతమంది విద్యార్థులు ఇంటి వద్ద నుండి క్యారేజీలు తీసుకురావడం గమనించి వారితో మాట్లాడారు. పాఠశాల ముందు ఉన్న ఆర్‌వోబి నందు నీరు నిల్వ ఉంటుందని, దానివల్ల ఇబ్బందిగా ఉందని విద్యార్థులు కలెక్టర్‌కు చెప్పగా సత్వర చర్యలకు కలెక్టర్ హామీనిచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులు, సిబ్బందితో మాట్లాడారు. అనవసర వస్తువులను ఆస్పత్రిలో ఉంచొద్దని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పారు. సమయ పాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వద్దని చెప్పారు. కాన్పులు చేసేందుకు సరైన వసతులు లేవని, తగిన పరికరాలు ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరారు. పిడుగురాళ్ల పట్టణంలో వైద్య కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని, ప్రస్తుతం మార్కెట్ యార్డు నందు వైద్య కేంద్రం నిర్వహిస్తున్నామని డాక్టర్ ప్రభావతి చెప్పారు.

హైవేపై అర్ధరాత్రి మొసలి సంచారం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని అద్దంకి-నార్కెట్పల్లి రాష్ట్ర రహదారిపై బుధవారం రాత్రి సమయంలో మొసలి సంచారం కలకలం రేపింది. అర్ధరాత్రి సమయంలో రోడ్డుపై మొసలి కనిపించడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. సుమారుగా ఆరడుగులు పొడవు గల మొసలి రోడ్డుపైకి రావడంతో వాహనదారులు స్థానిక పోలీసులకు,అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. కొద్దిసేపటికి మొసలి హైవే పక్కనున్న పొదలవైపు వెళ్లిపోయినట్లు వారు తెలిపారు. బుధవారం ఉదయం హైవే వద్దకు చేరుకున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి వీరేశం సిబ్బందితో కలిసి మొసలిని పట్టుకునేందుకు వెతుకులాడారు. బోనులు ఏర్పాటు చేశామని, కనిపించగానే రాళ్లు వేయటం, కర్రలతో కొట్టడం లాంటివి చేయొద్దని కోరారు. తమకు సమాచారం అందిస్తే మొసలిని పట్టుకొని సంరక్షణ కేంద్రానికి తరలిస్తామన్నారు.

సౌర రంగంలో ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - వినుకొండ

నిరుద్యోగ యువతీ, యువకుల కోసం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ (ఎన్ఐఐఎస్ఇ) సహకారంతో ఆంధ్రప్రదేశ్ న్యూ, రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సౌర రంగంలో 'సూర్యమిత్ర' పేరుతో ఆషా సొసైటీ నందు శిక్షణిస్తున్నట్లు డైరెక్టర్ కరిముల్లా తెలిపారు. శిక్షణలో చేరిన వారికి ఉచిత భోజన వసతి కల్పిస్తున్నట్లు వివరించారు. ఆషా సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్ యొక్క సోలార్ ఇన్‌స్టాలర్ కోర్సుకు సంబంధించిన కరపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. రెసిడెన్షియల్ విధానంలో 3 నెలలపాటు కొనసాగే ఈ కోర్సులో చేరేందుకు ఐటీఐ, డిప్లొమా, ఇంటర్ పూర్తిచేసిన వారు అర్హులని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. బ్యాచ్‌కు 30 మంది చొప్పున బ్యాచ్‌లను ప్రారంభిస్తున్నట్లు, రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. సౌర రంగంలో అనేక ఉపాధి అవకాశాలు ఉండటంతో కేంద్రం ఈ శిక్షణనిస్తోందని, శిక్షణానంతరం ఉత్తీర్ణులైన వారికి స్కిల్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ జాబ్స్ సంస్థతో సర్టిఫికెట్లు, ప్రముఖ సోలర్ పరిశ్రమలలో ఉద్యోగం ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యుత్ బిల్లు నేడు అందరికి బండెడు భారంగా తయారైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరూ కేవలం రూ.21 వేల డౌన్ పేమెంట్‌తో 360 యూనిట్ల విద్యుత్ ఉచితంగా పొందవచ్చని, ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని చెప్పారు. ఇంటి పై కప్పుపై 3 కిలో వాట్స్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చని, ఈ పథకానికి తక్కువ వడ్డీకే బ్యాంక్ రుణాలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఆషా సొసైటీ డైరెక్టర్ కరిముల్లా, ఇన్‌ఛార్జి మదార్ వలి, సిబ్బంది పాల్గొన్నారు.

సహన మృతికి కారకుడు నవీన్‌ను కఠినంగా శిక్షించాలి

సిఐటియు ఆధ్వర్యంలో నిరసనలో నాయకుల డిమాండ్

తెనాలి పట్టణంలో ప్రేమించి పెళ్లి చేసుకుంటానని, నమ్మించి, మోసం చేసి, చివరకు సహన మృతికి కారణమైన రాగి నవీన్ ను కఠినంగా శిక్షించాలని సిఐటియు ఆధ్వర్యంలో జిల్లాలో పలుచోట్ల నిరసన తెలిపారు.

ప్రజాశక్తి - పెదకాకాని : గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించిన సహన కు న్యాయం చేయాలని నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ పెదకాకాని సిఐటియు ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ మహిళలపై రోజురోజుకీ అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నావని మహిళలకు రక్షణ లేకుండా పోతున్నదని ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించేందుకు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని చనిపోయిన సహన కుటుంబానికి ఆర్థికంగా ఆదుకొని నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బురదగుంట సాంబయ్య బేతపూడి బాబురావు ఆముదాల నాగేశ్వరరావు ఎం వెంకాయమ్మ కే లక్ష్మి జెట్టి రాజలక్ష్మి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-తాడేపల్లి : తెనాలి పట్టణంలో ప్రేమించి పెళ్లి చేసుకుంటానని, నమ్మించి, మోసం చేసి, చివరకు సహన మృతికి కారణమైన రాగి నవీన్ ను కఠినంగా శిక్షించాలని సి ఐ టి యు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు అధికారులను కోరారు. బుధవారం తాడేపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం ఎంఆర్ ఓ డి సీతా రామయ్యకు వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తు లో ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు కే లక్ష్మి, కరుణ, బేబీ, వినోదిని, కమల, తంబి రాణి,కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించిన సహన కు న్యాయం చేయాలని నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో హైకోర్టు వద్ద బుధవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు మాట్లాడుతూ, మహిళలపై రోజురోజుకీ అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించేందుకు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని, చనిపోయిన సహన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొని నిందితుడిని కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి - చేబ్రోలు: సహనను చంపిన నవీన్ ను తక్షణమే శిక్షించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చేబ్రోలులోని కచేరి సెంటర్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహిళలపై హత్యలు, అత్యాచారాలు, దాడులు అరికట్టడంలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ వహించడం లేదని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వాలు మాటలకే పరిమితం అవుతున్నాయని, నిందితులకు అధికార పార్టీ అండతో సులభంగా తప్పించుకు ంటున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక దాడులు పెరుగుతున్న అరికట్టడంలో తగిన శ్రద్ధ వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు నాయకురాలు రాఘవమ్మ మాట్లాడుతూ మహిళలను ఇలా వేధిస్తుంటే మాకు రక్షణ ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు మహిళలంతా ఐక్యంగా పోరాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి హనుమంతరావు, శారద, దీపికా తదితరులు పాల్గొన్నారు.



చేబ్రోలులో

ప్రజాశక్తి -తాడికొండ : సహన మతికి కారుకుడైన నవీన్ ను కఠినంగా శిక్షించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు డిమాండ్ చేశారు. తాడికొండలోని పోలీస్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ పేరుతో యువతిని గర్భిణిని చేస పెళ్లి చేసుకోమని అడిగినందుకు దాడి చేసి గాయపరచిన దుర్మార్గుడును ఖఠినంగా శిక్షించాలన్నారు. పార్టీలకతీతంగా సహన కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ప్రేమ్ కుమారి, సరళ, రజని, సిఐటియు నాయకులు చింతల భాస్కర్ రావు, కనగాల పూర్ణచంద్రరావు, స్వాతి, పిచ్చమ్మ, వీరయ్య పాల్గొన్నారు.

పెదకాకానిలో

తుళ్లూరులో

తాడికొండలో

తాడేపల్లిలో

జీవో 7 ప్రకారం జీతాలు చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి - మంగళగిరి : మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల పని నైపుణ్యానికి సంబంధించి జీవో నెంబర్ 7 ప్రకారం స్కిల్స్, సెమీ స్కిల్స్ జీతాలు చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరి సిఐటియు కార్యాలయంలో బుధవారం రాత్రి ఎంటిఎంసి ఇంజినీరింగ్ సెక్షన్ సిబ్బంది విస్తృత సమావేశం ఎం శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉమా మహేశ్వరావు మాట్లాడుతూ చట్టబద్ధమైన సెలవులు, ఎక్స్‌గ్రేషియో కార్మికులకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంగళగిరి తాడేపల్లి పరిధిలోని విలీన గ్రామాలకు చెందిన ఇంజినీరింగ్ కార్మికులకు నేటికీ పిఎఫ్, ఈఎస్ఐ ఇవ్వలేదన్నారు. జీవో ప్రకారం రూ.18500 వేతనం నేటికీ చెల్లించకపోవడం అన్యాయమన్నారు. గత సమ్మె కాలం సందర్భంగా రూ.1000 మంగళగిరిలో కార్మికులకు ఇవ్వలేదని అన్నారు. వీరి వేతనాల పెంపు కోసం ఏర్పాటుచేసిన 9 మంది అధికారుల కమిటీ నివేదికను ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో పెండింగ్‌లో ఉందని, సమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో జరిగే పోరాటంలో కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఎంటిఎంసి కన్వీనర్ ఎస్ ఎస్ చెంగయ్య, రాజధాని సిఐటియు అధ్యక్షులు ఎం రవి, తాడేపల్లి మండల సిఐటియు నాయకులు డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

వలస కార్మికులకు చట్టాలను అమలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : భవన నిర్మాణ రంగంలో ఉన్న వలస కార్మికుల్ని గుర్తించి వారికి కార్మిక చట్టాలు అమలు చేయాలని సిఐటియు గుంటూరు తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు కోరారు. బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) డొంక రోడ్ జోన్ విస్తృత సమావేశం సంజీవయ్య నగర్ జోనల్ ఆఫీస్‌లో పోలే విమల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వలస కార్మికులకు రేషన్ కార్డులు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా ఇంతవరకు దానిని అమలు చేయలేదన్నారు. సంఘం తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి పి.దీవెనరావు మాట్లాడుతూ ఇసుక అందుబాటులో లేదని దీనివలన భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. కార్మికుల సమస్యలపై ఈనెల 25న తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌కి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో రాజు, మురికిపూడి సారథి, బద్దెల శ్రీనివాసరావు, జాన్‌బాబు నూతలపాటి సారథి, చంటి తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతో క్యాన్సర్ నిర్మూలన

ప్రజాశక్తి-గుంటూరు

వాతావరణం మార్పులు, మనుషుల జీవనశైలి, తీసుకుంటున్న రసాయనిక పంటల ఆహారం ద్వారా క్యాన్సర్ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా విజృంభిస్తున్నదని ప్రజలలో ఈవ్యాధి పట్ల పూర్తిస్థాయి అవగాహన, జీవన శైలిలో మార్పు ద్వారానే అరికట్టగలమని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ అన్నారు. ప్రజాలోచన వేదిక ఆధ్వర్యంలో జిజిహెచ్ నాట్కో సమావేశ మందిరంలో క్యాన్సర్ రోగులకు అంకిత భావంతో సేవలందిస్తున్న జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, నాట్కో హెచ్ఓడి, ప్రొఫెసర్ డాక్టర్ జి.దుర్గాప్రసాద్, ప్రొఫెసర్ టీవీ శివరామకృష్ణ, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎం.శ్రీనివాస్, డాక్టర్ ఏ.జాహ్నవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎన్ మురళి, డాక్టర్ టి వెంకట్ రెడ్డి, డాక్టర్ జ్యోతుల మురళీకృష్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆవుల విజయ కుమారిల అభినందన, సత్కార సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ రోగ పీడితులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సొంత బంధువుగా ఆదరించి పూర్తిస్థాయిలో నాట్కోలో అన్ని రకాల పరీక్షలు, శస్త్ర చికిత్సలు, మందులు, పేషెంట్‌తో పాటు సహాయకులకు భోజన సదుపాయాలు కార్పొరేట్ ఆసుపత్రులకు భిన్నంగా సేవలందిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో 100 నుండి 250 పడకల క్యాన్సర్ హాస్పిటల్‌గా రూపు దిద్దుకుంటున్న సందర్భంగా ప్రజలు నన్నపనేని వెంకన్న చౌదరిని తమ గుండెల్లో పెట్టుకుంటారని చెప్పారు. నాట్కో కోఆర్డినేటర్ యడ్లపాటి అశోక్‌కుమార్, ప్రజాలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నాట్కో సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వల్లూరు సదాశివరావు నాట్కో ఆసుపత్రికి రూ.50 వేలు విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో సర్జికల్ ఆంకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రామారావు, డైటీషియన్ పీరూ సాహెబ్, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కిరణ్ కుమార్‌ను సత్కరిస్తున్న ప్రజాలోచన వేదిక సభ్యులు, ఇతర వైద్యులు

27 నుండి ఫ్యాక్టరీ భూముల్లోకి ...

తాడేపల్లి ఎసిసి కార్మికులకు అఖిలపక్షం మద్దతు

ప్రజాశక్తి-తాడేపల్లి

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం, న్యాయంగా తమకు రావాల్సిన బకాయిల కోసం 31 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్న ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు తాడేపల్లి పట్నం లోని సిఐటియు, ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, టిఎన్ టి యు ఎ , ఐఎఫ్ టి యు సి తోపాటు అన్ని కార్మిక ట్రేడ్ యూనియన్‌లు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసినట్టు అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు ఒక ప్రకటనలో తెలిపాయి. తమకు రావలసిన బకాయిల సాధన కోసం ఈనెల 27వ తేదీ సిమెంట్ ఫ్యాక్టరీ భూముల్లోకి వెళ్తున్నట్టు కార్మికులు తెలిపారు. న్యాయమైన తమ డిమాండ్‌కు కార్మిక సంఘాలతో పాటు అన్ని ప్రజా సంఘాలు, ప్రజలు మద్దతివ్వాలని కార్మికుల కోరుతున్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆలపాటి

శాంతి భద్రతలపై జగన్ వ్యాఖ్యలు విడ్డూరం

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో ఎన్నో నేరాలు, ఘోరాలు జరిగితే ఎప్పుడు స్పందించని వైఎస్ జగన్ ఇప్పుడు శాంతి భద్రతల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విమర్శించారు. బుధవారం జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెనాలి యువతి సహనా ఘటనపై పరామర్శకు వచ్చి మాట్లాడిన మాటలు చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. గత ఏళ్ల రాష్ట్రాన్ని రావణకాష్టం చేసి గంజాయి వనంగా మార్చారని ఇప్పుడు పరామర్శల పేరుతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని అన్నారు. తాడేపల్లిలో జగన్ ఇంటి దగ్గర యువతిపై అఘాయిత్యం జరిగితే పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వైసిపి హయంలో మహిళల పై అఘాయిత్యాలు, హత్యలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. మహిళలపై అఘాయిత్యాలను కూటమి ప్రభుత్వం సహించదన్నారు. అఘాయిత్యాలు చేసేవారు ఎంతటివారైనా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాసనసభ్యురాలు గల్లా మాదవి మాట్లాడుతూ పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డికి రాజకీయం చేయటానికి మాత్రమే మహిళలు కనిపిస్తారా..? గడిచిన 5ఏళ్ల మీ పాలనలో మీ సైకోలు మహిళల మీద చేసిన దాడులు మరచి పోయారా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి సొంత చెల్లిని,తల్లిని నీ పార్టీ వారే సోషల్ మీడియా వేదికగా అత్యంత జుగుప్సాకరంగా తిట్టించిన విషయము ఎవరు మర్చిపోలేదన్నారు. సమావేశంలో చిట్టాబత్తిన చిట్టిబాబు, మద్దిరాల ఇమ్మానుయేల్ (మ్యాని), నాయుడు ఓంకార్, వేములకొండ శ్రీనివాస్, బొబ్బిలి రామారావు, వేములపల్లి శ్రీరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలు విడ్డూరం : ధూళిపాళ్ల

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

తెనాలి యువతి సహన మృతి ఘటన సందర్భంగా గుంటూరులో మాజీ సిఎం జగన్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదం గా ఉన్నాయనీ ఎంఎల్‌ఏ ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. బుధవారం సాయంత్రం గుంటూరులోని తన కార్యాలయం లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గుంటూరు లో వైసిపి హయంలో రమ్య, ఆరుద్ర హత్యలు సందర్భంగా పర్యటనకు వచ్చిన నారా లోకేష్, తనపై గతంలో కేసులు పెట్టారనీ అన్నారు. మేము బాధితులను పరామర్శించడానికి వెళితే వాళ్ల కార్యకర్తలను అడ్డుకున్నారని తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. తమ ప్రభుత్వంలో జగన్‌ను, వైసిపి నేతలను అడ్డుకో లేదన్నారు. గత ప్రభుత్వంలో హత్యలు, అత్యాచారాలు చేసిన వ్యక్తులను జగన్ కాపారనీ ఆరోపించారు. వాలంటీర్లు వంటరి మహిళలపై అఘాయిత్యాలు చేస్తే జగన్ పట్టించుకోన్నాడా? అని ప్రశ్నించారు.

మాట్లాడుతున్న ధూళిపాళ్ల నరేంద్ర

పాఠశాలకు గ్రీన్‌బోర్డులు బహూకరణ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని జాలాది మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (హెచ్‌ఇ)కు గ్రామానికి చెందిన జరుగుల సుధావాణి రూ.12 వేలతో రెండు గ్రీన్ బోర్డులను బుధవారం బహూకరించారు. వీటిని ఎంఇఒ-1 ఎం.వి నాగరత్నం ద్వారా హెచ్‌ఎం ఎన్.మునియ్యకు అందించారు.

గుండెపోటుతో లైన్ ఇన్‌స్పెక్టర్ మృతి

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు లైన్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న గడ్డం రవీంద్రబాబు (50) గుండెపోటుతో చనిపో యారని ఏఈ ఎస్ గాంధీ బాబు బుధవారం తెలిపారు. రోజు మాదిరిగా విధులు ముగించుకొని ఇంటికి వెళ్లిన రవీంద్రబాబు తెల్లవారు జామున గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లగా కొద్దిసేపటికి మృతి చెందారు. నాలుగేళ్లుగా ఈపూరు లైన్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తూ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించేవారని రవీంద్రబాబు మతి పట్ల విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. భౌతికకా కాయాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సొలసలో నేడు మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని సోలసలో గురువారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంక్ మేనేజర్ కొండపాటి ప్రణీత్ తెలిపారు. విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరాన్ని గ్రామంలోని శ్రీ భూ సమేత రంగనాయక స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న మండపంలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గుంటూరుకు చెందిన శ్రేష్ట మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొని గుండెలకు సంబంధిత వ్యాధులకు సంబంధించి ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తారని, గుంటూరుకు చెందిన మ్యాక్సీవిజన్ ఆధ్వర్యంలో కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించి శిబిరానికి హాజరయ్యేవారు ఆధార్ కార్డు జిరాక్సు కాపీ తెచ్చుకవాలని సూచించారు.

ఓట్ల కోసం 375 దరఖాస్తులు

ప్రజాశక్తి - నకరికల్లు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటు హక్కు కోసం 375 దరఖాస్తు స్వీకరించినట్టు తహశీల్దార్ పుల్లారావు బుధవారం తెలిపారు. పట్టబద్రులు ఎవరైనా ఉంటే నవంబర్ 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో కానీ ఆఫ్ లైన్ కానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతోపాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఒడి లేదా ప్రోవిజినల్ సర్టిఫికెట్ మీద గెజిటెడ్ సంతకంతో పాటు ఆధార్ కార్డు, ఓటర్ కార్డును ఇవ్వాలని తెలిపారు.

ఓటు నమోద కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్లో పట్టభద్రుల ఓటరు నమోదు శిబిరాన్ని టిడిపి నాయకులు ఎం.శివనాగమల్లేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. నాయకులు చౌటా శ్రీనివాసరావు, ఎం.చలపతి, ఎ.జయరాం, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మృతి చెందిన కార్మిక కుటుంబాలకు దక్కని న్యాయం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో తదితర కారణాలతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.సాల్మన్ డిమాండ్ చేశారు. నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో కార్మికులు బుధవారం ధర్నా చేశారు. సాల్మన్ మాట్లాడుతూ మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా సాయం అందక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, కారుణ్య నియామకం కింద నియమించిన కార్మికులకు ఆప్కాస్‌లో చేరక పోవడంతో రెండేళ్ల నుండి విధులు నిర్వహిస్తున్నా వేతనాలు చెల్లించడం లేదని చెప్పారు. ఏళ్ల తరబడి వేతనాలు ఇవ్వకపోతే కుటుంబ పోషణ ఎలాగని ప్రశ్నించారు. ఈ సమస్యలపై కమిషర్, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించిన స్పందన లేదని విమర్శించారు. ఇదేతీరు కొనసాగితే మెరుపు సమ్మె చేపడతామని హెచ్చరించారు. ధర్నాలో మల్లయ్య, యోహాను, పి.ఏసు, జీవరత్నం, వీరకుమార్, విజయలక్ష్మి, మార్తమ్మ, కె.ప్రసాద్, రమణ, నరసింహారావు, దేవయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల ఆందోళన

కొనసాగిన బాధిక కార్మికులు, ఉద్యోగుల దీక్షలు

రాజకీయ వేధింపులలో భాగంగా విధులు నుండి తొలగించిన మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులు, ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలను బుధవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ దీక్షాపరులకు పూలమాలవేసి దీక్షలను ప్రారంభింపజేశారు. దీక్షలకు సంఘీభావం తెలిపిన శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ కార్మికుల పొట్ట కొట్టడం తగదని మండిపడ్డారు. కార్యక్రమంలో యూనియన్ మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం పట్టణ అధ్యక్షులు చిన్న అల్లాబక్షు, షేక్ మహబూబ్ సుభాని, షేక్ మహబూబ్ బాషా, షేక్ సైదా, పి.రమణ, ఎ.పద్మ పాల్గొన్నారు.

సంతకాలు, వేలిముద్రలు లేకుండానే కూలి చెల్లింపు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఉప్పరపాలెం, గోపువారిపాలెం, చిట్టాపురం, వనికుంట, ఇనుమెళ్ల, బొగ్గరం, ఊడిజర్ల, కొండాయపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ గ్రామసభలు బుధవారం జరిగాయి. వనికుంట గ్రామ సభకు గ్రామస్తులు హాజరు కాకపోవడంతో సచివాలయ సిబ్బందితో గ్రామసభ నిర్వహించారు. సామాజిక తనిఖీల్లో గుర్తించిన అంశాలను ఆయా సభల్లో డీఆర్పీలు చదివి వినిపించారు. కొన్ని గ్రామాల్లో సంతకాలు, వేలిముద్రలు లేకుండానే వేతనాలు చెల్లించారు. పని ప్రదేశాల్లో పని వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయలేదు. వనికుంట గ్రామంలో చనిపోయిన ఇద్దరికి ఐదు రోజులు వేతనాలు చెల్లించారు. బొగ్గరంలో ఉద్యాన పంటలకు సంబంధించి 141 నిమ్మ మొక్కలకు బిల్లులు చెల్లించగా క్షేత్రస్థాయిలో తనిఖీ సిబ్బంది పరిశీలించగా ఆ ప్రదేశంలో 36 మొక్కలే ఉన్నట్లు గుర్తించారు. కొన్ని పనులకు కొలతలు తీయకుండానే బిల్లులు చెల్లించారన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పి జెఎస్ రాజు, సర్పంచ్ బి.వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శులు, డీఆర్పీలు పాల్గొన్నారు.



జడ్‌పి పాఠశాలలో క్రీడా విద్యాధికారి తనిఖీ

ప్రజాశక్తి - కారంపూడి

స్థానిక జెడ్‌పి పాఠశాలను రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఆర్ఐపిఇ) డాక్టర్ మహబూబ్ బాషా బుధవారం సందర్శించారు. వ్యాయామ విద్యకు సంబంధించిన రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు క్రీడల్లో శిక్షణపై పిఇటి స్వర్ణ రాజుతో మాట్లాడారు. అసిస్టెంట్ స్కూల్ గేమ్స్ సెక్రటరీ రాధాకృష్ణమూర్తి, గురజాల నియోజకవర్గ క్రీడ కో-ఆర్డినేటర్ నర్సిరెడ్డి, పాఠశాల పిడి శ్రీనివాసరావు, మాచర్ల నియోజకవర్గం క్రీడా కోఆర్డినేటర్ ఎక్స్మస్ జాన్, హెచ్‌ఎం పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నియామక పత్రాలు పొందిన విద్యార్థినులతో యాజమాన్యం

42 మంది ఎంఎఎం విద్యార్థినులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బెంగుళూరుకు చెందిన దిగ్గజ సాఫ్ట్‌వేర్ కంపెనీ అకాడెమోర్ నరసరావుపేట మండలంలోని కేశానుపల్లి గ్రామ పరిధిలోగల ఎంఎఎం మహిళ ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల విద్యార్థినులు 42 మంది ఉద్యోగాలు సాధించారని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య బుధవారం తెలిపారు. కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు మాట్లాడుతూ విద్య పరంగా వెనుకబడిన పల్నాడు జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రాంగణ ఎంపికలు విద్యార్థులలో ఆత్మ విశ్వాసం నింపుతుందన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు మొదటి 6 నెలల శిక్షణా కాలంలో రూ.25 వేలు, అనంతరం రూ.4.60 లక్షల వార్షిక వేతనం లభిస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ సాదినేని రామారావు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్లేసెమెంట్ ఆఫీసర్ జె.రవిశంకర్, విభాగాధిపతులు రాధికా, సితార, నవీన్ పాల్గొన్నారు.

భారాలకు వ్యతిరేకంగా 8-15 తేదీల్లో ఆందోళనలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

కన్నెగంటి హనుమంతు భవన్‌లో పిడుగురాళ్ల, మాచవరం మండలాల సిపిఎం విస్తృత సమావేశం టి.సుబ్బయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముందుగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ప్రొఫెసర్ సాయిబాబా, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య తదితరులు చిత్రపటాలకు పూలమాలేసి నివాళు లర్పించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, ఎస్.ఆంజనేయులు నాయక్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతోందని, కార్మికుల హక్కులను కాలరాసేలా నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందని విమర్శించారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని మండిపడ్డారు. పిడుగురాళ్ల పట్టణంలో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న సామూహిక గృహాలు, వ్యక్తిగత ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, భారత్ పెట్రోలియం గ్యాస్ పైప్‌లైన్ బాధజత రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, అదనపు విద్యుత్తు చార్జీల పెంపుదల ప్రతిపాదన విరమించుకోవాలని, స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. ఈ మేరకు తీర్మానాలను ఆమోదించారు. అనంతరం పిడుగురాళ్ల మండలం కన్వీనర్‌గా తెలకపల్లి శ్రీనివాసరావు, సభ్యులుగా బత్తుల వెంకటేశ్వర్లు, జనగం రమణ, ఎస్‌కె మస్తాన్‌వలి, కొదమల అజయ్ హర్షను సమావేశం ఎన్నుకుంది. డి.భూలక్ష్మి, సుందర్‌రావు, జి.బిక్షాలు, ఇ.నాగేశ్వరరావు, ఎస్.వెంకటకృష్ణ, కె.సాయికుమార్, డి.వెంకటేశ్వర్లు, జి.కొండమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో సిపిఎం మండల సమావేశం ఎస్.వెంకటేశ్వరరాజు అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదరన్శివర్గ సభ్యులు జి.రవిబాబు మాట్లాడుతూ రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా జమిలి ఎన్నికలకు కేంద్రం ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పేరిట ఇచ్చిన హామీలు అమలు చేయకుండా లడ్డు వివాదం తెరమీదకు తెచ్చి పక్కదొవ పట్టిస్తున్నారని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఇస్తామన్న అన్నదాత సుఖీభవ పథకం తక్షణమే అమలు చేయాలన్నారు. ప్రజలపై భారాలకు, ప్రభుత్వ రంగ సంస్థల ఆమ్మటాన్ని వ్యతిరేకిస్తూ వచ్చే నెల 8 నుండి 15వ తేదీ వరకు ప్రజాపోరు చేపట్టనున్నట్లు చెప్పారు. వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారుల చెరలో గ్రామీణులు పడ్డారని, ఆ సంస్థలను ప్రభుత్వం అదుపు చేయాలని కోరారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, చేతి వృత్తుదారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పశువుల దాణా ధరలు అదుపు చేసి తక్కువ ధరకు అందించాలని, రైతు సేవా కేంద్రాల ద్వారా మొక్కజొన్న విత్తనాలను రాయితీపై సరఫరా చేయాలని కోరారు. ఈ మేరకు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్‌గా సరికొండ వెంకటేశ్వరరాజును, కమిటీ సభ్యులుగ పొట్లూరి అంజిరెడ్డి, బత్తుల బాలకోటయ్య, ఇక్కుర్తి కోటేశ్వరరావు, అంగులూరి ఫణీంద్రలను ఎన్నుకున్నారు. నాయకులు డి.శివకుమారి, కె.రామారావు, బి.నాగేశ్వరావు పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్లు వేగవంతం చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో రెవెన్యూ వసూళ్లు వేగవంతం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. ఇటీవల చేపట్టిన సర్వేలో గుర్తించిన ఆస్తిపన్ను లేని భవనాలకు వచ్చే సమావేశం నాటికి పన్ను విధింపు జరగాలని స్పష్టం చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో అదనపు కమిషనర్‌తో కలిసి డిప్యూటీ కమిషనర్, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లతో రెవెన్యూ విభాగ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వారీగా వసూళ్ళపై సమీక్షించి, పన్ను వసూళ్లలో పురోగతి ఉండాలని, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పన్ను వసూళ్లపై ప్రత్యేక దష్టి సారించాలని ఆదేశించారు. తదుపరి సమావేశానికి పాత బకాయిల వసూళ్ళు, సర్వేలో గుర్తించిన షుమారు 4 వేల ఆస్తులకు నూతన పన్ను విధింపులో పురోగతి

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

ఉండాలని, వసూళ్లకు రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించాలని అదనపు కమిషనర్‌ని ఆదేశించారు. వార్డు సచివాలయాల వారీగా కమర్షియల్, రెసిడెన్సీల వారీగా పున:పరిశీలన చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాల బకాయిలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులు రోజు పని గంటల్లో సగం సమయం పన్ను వసూళ్లు, మరో సగం సమయం నూతన అసెస్మెంట్లకు పన్ను విధింపుపై కేటాయించుకోవాలన్నారు. సచివాలయం పరిధిలో నూరు శాతం డిమాండ్ నోటీసులు అందించాలన్నారు. పన్ను వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాల మేరకు పురోగతి లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఖాళీ స్థల పన్ను విధింపులో అలక్ష్యం ఉండకూడదన్నారు. నీటిపన్ను, మీటర్ చార్జీల పెండింగ్‌పై అసహనం వ్యక్తం చేసి, క్యాష్ కౌంటర్లలో నీటి పన్ను చెల్లించిన తర్వాతనే ఆస్తి పన్నుచెల్లించేలా చర్యలు తీసుకోవాలని, నీటి పన్ను బకాయి చెల్లించని వారికి ట్యాప్ కనెక్షన్ తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సర్వీస్‌లు నిర్దేశిత గడువులోగా పరిష్కారం కావాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులు రెహమాన్, రవికిరణ్ రెడ్డి, శివన్నారాయణ, సాదిక్ భాష, సూపరిండెంట్ వెంకట రామయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

అనారోగ్యంతో బాధపడుతూ ముందస్తు చికిత్స కోసం మంగళగిరి పట్టణానికి చెందిన తాడిశెట్టి శ్రీనివాసరావు, తిరువీధుల రమేష్ ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకోగా మొత్తం రూ. 2,97,178 మంజూరు అయ్యాయి. ఆ ఎల్‌వోసీ చెక్కులను టీడీపీ నాయకులు బాధితుల ఇళ్లకు వెళ్లి బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పార్లమెంట్ బీసీ సెల్ నాయకులు వాకా మంగారావు, చేనేత నాయకులు జంజనం వెంకట సుబ్బారావు, 17వ వార్డు అధ్యక్షులు తేలి వెంకటేశ్వరరావు, 19వ వార్డు ప్రధాన కార్యదర్శి తాడిచర్ల వీరన్న, దామర్ల బిక్షారావు, జంజనం సాంబశివరావు, గుడిపూడి శివకష్ణ, పాలాది ఏసు, తిరువీధుల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బాలల నిర్ణయాలకు ప్రాధాన్యమివ్వాలి

ప్రజాశక్తి - తాడికొండ

బాలలకు మంచి బాల్యం అందించాలని క్రాప్ జిల్లా కో- ఆర్డినేటర్ జి. వెంకట్ అన్నారు. మండలంలోని దామర పల్లి గ్రామంలో బాలల భాగస్వామ్య ప్రాముఖ్యతపై గ్రామ బాలల సంబంధిత కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్- క్రాప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవ నిర్వాహకులు బాలల మాట విని గౌరవించి నిర్ణయాలు తీసుకున్నప్పుడే మెరుగైన సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఈ ఓ పాండు రంగారావు, ఎంపీటీసీ తులసిరామ్, డాక్టర్ తబిత శాంతి, జయరాజు, బ్యాలా డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఎఐతో దేశరక్షణ ప్రాజెక్టుకు స్టాన్ఫోర్డ్ వర్సిటీ ఆమోదం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన డాక్టర్ రమేష్ కన్నెగంటి దేశ రక్షణపై ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో తయారు చేసిన ప్రాజెక్టుకు స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ ఆమోదం లభించింది. ఆ యూనివర్సిటీ ఆహ్వానం మేరకు అమెరికా వెళ్ళి ఈనెల 26 నుంచి 31 వరకూ ఆయన ప్రాజెక్ట్‌ను వివరించనన్నారు. ఈ సందర్భంగా బుధవారం ప్రవాస భారతీయులు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి స్థానిక ముత్తిం శెట్టివారిపాలెం నివాసంలో డాక్టర్ రమేష్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదు మానవ రక్షణ అధ్యయన సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ రమేష్ కన్నెగంటి దేశ రక్షణకు సంబంధించి ఓడరేవుల్లో స్మగ్లింగ్ అరికట్టడం, సైబర్ నేరాలను పసిగట్టడం వంటి అంశాలతో ప్రాజెక్టును రూపొందించడం అభినందనీయమన్నారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ దేశంలో 12 అతిపెద్ద, 180 వరకు చిన్న ఓడరేవులు ఉన్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహకారంతో వాటి రక్షణ కోసం రూపొందించిన ప్రాజెక్టుకు ఆమోదం లభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా రూపొందించిన ప్రాజెక్టులలో 25 దేశాలకు సంబంధించిన ప్రాజెక్టులకు స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీ ఆమోదం లభించిందని, భారత్ నుంచి ఆమోదం పొందిన ఏకైక ప్రాజెక్టు తనదేనని చెప్పారు. కార్యక్రమంలో అరసం జిల్లా అధ్యక్షులు చెరుకుమల్లి సింగారావు, బాల సాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీంజాని, కె గోపీచంద్, న్యాయవాది పొన్నం విజయకుమార్, కె వెంకటేశ్వరరావు, మణికుమార్, శ్రీనివాసరావు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

డాక్టర్ రమేష్ ను సత్కరిస్తున్న డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి

డాక్టర్ అఖిలేష్ గుప్తాకు కెఎల్‌యు విజనరీ అవార్డు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మాజీ యుజిసి కార్యదర్శి , సెర్బ్ సలహాదారు డాక్టర్ అఖిలేష్ గుప్తాకు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ విజనరీ అవార్డును బుధవారం అందజేశారు. వర్సిటీలో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవ సదస్సుకు వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, చాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు లు ముఖ్య అతిథులుగా హాజరయి డాక్టర్ అఖిలేష్ గుప్తాకు కెఎల్ యు విజనరీ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సైన్స్ పరంగా, సామాజికంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో సేవలందించినందుకు వారిక ఈ ఏడాది నుండి విజనరీ అవార్డులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత 40 ఏళ్లుగా సైన్స్ ను అభివృద్ధి చేయడానికి ఎంతగానో కృషి చేసినందుకుగాను తాము డాక్టర్ అఖిలేష్ గుప్తాకు ఈ విజనరీ అవార్డును అందించామని తెలిపారు.

హామీలు అమలు పరచకుండా మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - మంగళగిరి

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలక విజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజల పక్షాన పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ చేపడుతుంది అని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళగిరి అధ్యక్షులు కాంతేటి జీవన్ సాగర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు జె శారద,మంగళగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలు కే రాధిక, పట్టణ ఉపాధ్యక్షులు గోలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆపార్టీ శ్రేణులు

వింధ్యశ్రీ సంస్థ చైర్మన్ గట్టుపల్లి వితరణ

ప్రజాశక్తి చేబ్రోలు

బుధవారం చేబ్రోలు గ్రామంలో అయ్యప్ప మాల ధారణ చేసిన స్వాములకు వింధ్యశ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ గట్టుపల్లి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సద్ది కార్యక్రమం చేబ్రోలు శివాలయంలో ఘనంగా ప్రారంభించారు. ఈనెల 23 నుండి నుండి 41 రోజుల పాటు అయ్యప్ప స్వాముల సద్ది కార్యక్రమంను ఉచితంగా ప్రతీ రోజు నిర్వహించటం జరుగుతుందని చైర్మన్ గట్టుపల్లి సుబ్రహ్మణ్యం చెప్పారు. దీక్షలో ఉన్న స్వాములు ఈ ఉచిత సద్ది సేవలను ఉపయో గించుకోవాలని ఆయన కోరారు. చేబ్రోలులో కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు, ఇతరులకు అవసరమైన పలు సందర్భాల్లో స్వచ్ఛందంగా సహాయం చేయుటలో ముందుండే సుబ్రహ్మణ్యంను గ్రామ పెద్దలు, దీక్ష బూనిన స్వాములు ఆయనను అభినందించారు.

చిగురు ఆశ్రమంలో ఎన్ఆర్ఐ వితరణ

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని వెంకటపాలెం వద్ద ఉన్న చిగురు ఆశ్రమం లోని అనాధ పిల్లలకు బుధవారం దుస్తుల పంపిణీ చేశారు. బొద్దులూరి కృష్ణ చైతన్య (యుఎస్ఎ) ఆర్థిక సాయంతో రెడీమేడ్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ, ఎలాంటి ఆదరణ లేని చిన్నారులకు చిగురు ఆశ్రమం అండగా ఉండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో చిగురు ఆశ్రమం ఫాథర్ జయరాజు, స్ఫూర్తి సేవా సంస్థ కార్యదర్శి టి రవి, తుళ్లూరు మాజీ ఎంపిటిసి జొన్నకూటి ఏడుకొండలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చంగయ్య

2న కంటే రంగారావు వర్ధంతి సభ

జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి - మంగళగిరి

సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు, మంగళగిరి పట్టణ కార్యదర్శిగా పనిచేసిన కంటే రంగారావు వర్ధంతి సందర్భంగా నవంబర్ రెండో తేదీన మంగళగిరి సిపిఎం కార్యాలయంలో సాయంత్రం జరిగే సభను జయప్రదం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. బుధవారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం వివి జవహర్లాల్ అధ్యక్షతన జరిగింది. చెంగయ్య మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలో అధిక ధరలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రచారాన్ని జయప్రదం కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి బాలకష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, సిపిఎం పట్టణ నాయకులు ఎం చలపతిరావు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి సిఆర్.పాటిల్ నుండి పురస్కారాన్ని అందుకుంటున్న కెఎల్‌యు విసి

వాటర్ అవార్డుల్లో కెఎల్‌యుకు ఆల్ ఇండియా పురస్కారం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, జలవనరుల శాఖ, నదుల అభివృద్ధి మరియు గంగా పునరుజ్జీవన శాఖ ప్రకటించిన 5వ జాతీయ నీటి అవార్డులు 2023లో ఉత్తమ సంస్థ కేటగిరీలో కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అఖిల భారత ద్వితీయ బహుమతిని సాధించిందని కెఎల్ వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ బుదవారం తెలిపారు. ఈ అవార్డు ప్రదానోత్సవం ఈ నెల 22న కొత్త డిల్లీలోని న్యూ విజ్ఞాన్ భవన్‌లో జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, జలవనరుల శాఖ, నదుల అభివద్ధి మరియు గంగా పునరుజ్జీవన శాఖ ప్రకటించిన ఈ ప్రతిష్టాత్మక పురస్కారం, వివిధ వర్గాలలో నీటి వనరుల నిర్వహణ, పరిరక్షణలో అత్యుత్తమ విజయాలను గుర్తిస్తుందన్నారు. కేంద్ర మంత్రి సిఆర్.పాటిల్ చేతుల మీదుగా తాము పురస్కారాన్ని అందుకున్నట్లు తెలిపారు. వర్శిటీ ప్రాంగణంలో హాస్టళ్లలో డ్యూయల్ ప్లంబింగ్ సిస్టమ్స్, వర్షపు నీటికోసం 28 ఇంకుడు గుంతలను, రెండు బావులను, ఐదు బోర్‌వెల్ ఇన్ఫిల్ట్రేషన్ సదుపాయాలు భూగర్భజల స్థాయిలను మెరుగు పరిచేందుకు ఉన్నాయన్నారు. అదనంగా గంటకు 24,750 లీటర్ల మిశ్రమ వడపోత సామర్థ్యంతో 21 రివర్స్ ఆస్మాసిస్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసామన్నారు. క్యాంపస్‌లోని మురుగునీటి శుద్ధి కర్మాగారం నుండి రీసైకిల్ చేయబడిన నీటిని యంత్రాలతో చిలకరించే వ్యవస్థ ద్వారా మొక్కల కోసం సమర్థవంతంగా వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. 550 సెన్సార్-ఆధారిత టాయిలెట్లు, సమర్థవంతమైన నీటి నిర్వహణను ప్రోత్సహించే 662 కంటే ఎక్కువ నీటి మీటర్ల ద్వారా మరింత రుజువు చేయబడిందన్నారు. కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ వి. రాజేష్, అసోసియేట్ డీన్ కన్నెగంటి జ్యోతిష్య బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ తదితరులు

సెయింట్ ఆన్స్‌లో ఇ.ఎ ల్యాబ్స్ ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో ఇఎ ల్యాబ్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కంపెనీ వారు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించారు. కళాశాల నుండి యూజి, పీజి విద్యార్థినులు 77 మంది ఈ క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొనగా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రేమదివ్య , హెచ్‌ఆర్ స్పెషలిస్టు జాన్‌డేవిడ్ విద్యార్థులకు రాతపరీక్ష నిర్వహించారు. రాత పరీక్ష అనంతరం 27 మంది ఎంపికైనట్లు జాన్‌డేవిడ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను, కళాశాల ఉపాధి కల్పనాధికారి డాక్టర్ జె.ప్రతాప్‌రెడ్డిని, కమిటీ సభ్యులను ప్రిన్సిపాల్ సంధ్య అభినందించారు.

మలినేనిలో ముగిసిన 36 గంటల హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రాజెక్టులను పరిశీలిస్తున్న మహేంద్రవర్మ

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో రెండ్రోజులపాటు ఎఐ, సిఎస్ఇ-ఎఐఎంఎల్ మూడో సంవత్సరం విద్యార్థినులకు నిర్వహించిన మేక్ స్కిల్డ్ కంపెనీ నిర్వహించిన 36 గంటల హ్యాకథాన్ ముగిసింది. ముగింపు సందర్భంగా బుధవారం హ్యాకథాన్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌విఆర్ అండ్ జెసి ఎస్‌టిపి ఫౌండేషన్ సిఇఒ డాక్టర్ మహేంద్రవర్మ, మెక్‌స్కిల్డ్ సిఇఒ మధు హాజరై విద్యార్థినుల ఇన్నోవేటివ్ వీడియోలను పరిశీలించి, వారికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మహేంద్రవర్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని నేటి సాంకేతిక రంగంలో పోటీ పరంగా వారి కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకొని మరిన్ని విభిన్న ఇన్నోవేటివ్ ఐడియాలతో సొంత కంపెనీలు ప్రారంభించే దిశగా సాగాలన్నారు. మలినేని విద్యాసంస్థల అధినేత డాక్టర్ మలినేని పెరుమాళ్లు మాట్లాడుతూ విద్యార్థులు వారి ఇన్నోవేటివ్ ప్రాజెక్టులతో మలినేనిని అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.అప్పారావు, డైరెక్టర్ డి.శ్రీనివాసకుమార, హెడ్ చార్లెస్ జయరావు, ఎఐఎంఎల్ హెడ్ డాక్టర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలను అభినందించారు.

అవిశ్రాంత పోరాటంతో రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంకులు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న వెంకటేశ్వరరెడ్డి

దేశంలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను స్థాపించి 50 ఏళ్లు అయిన తరుణంలో తాము ఎన్నో ఏళ్లుగా చేస్తున్న అవిశ్రాంత పోరాటం కారణంగా రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంకుల ఏర్పాటుకు కేంద్రం సిద్ధం అవుతుందని ఆలిండియా రీజనల్ రూరల్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఎఐఆర్‌ఆర్‌బిఇఎ) సెక్రెటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.స్థానిక వెంకటేష్ గ్రాండ్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎఐఆర్‌ఆర్‌బిఇఎ కృషి వల్ల వాణిజ్య బ్యాంకులతో సమానంగా ఇతర అలవెన్సులు కూడా సాధించామని చెప్పారు. అంతకు ముందు ఆయన సిజిజిబి బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, బ్యాంకు ఛైర్మన్ కె.ప్రమోద్‌కుమార్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. సమావేశంలో సిజిజిబి ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ బోడా శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ సిహెచ్.వెంకట్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ యండి.మజీద్, సిజిజిబి స్టాఫ్ ఫెడరేషన్ కార్యదర్శి సిహెచ్.యమలయ్య, కోశాధికారి మూర్తి, అధ్యక్షులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



విష్ణు, సాయి సాత్విక నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

వెంకయ్యనాయుడి మనువడు నిశ్చితార్థానికి హాజరైన సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డు వద్ద వున్న శ్రీకన్వెన్షన్ హాల్‌లో మాజీ భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడి మనవడు విష్ణు - సాయి సాత్విక నిశ్చితార్థ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు , గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి పాల్గొన్నారు. తొలుత శ్రీ కన్వెన్షన్ వద్ద హెలిప్యాడ్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, జేసీ ఎ.భార్గవ్‌తేజ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.కార్యక్రమంలో జిఎంసి కమిషనర్ పులి శ్రనివాసులు, ఆర్‌డిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థకు వన్నె తెచ్చిన జస్టిస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

జస్టిస్ లక్ష్మణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జ స్టిస్ కెజి శంకర్, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మాజీ మంత్రి డొక్కా తదితరులు

న్యాయవాద వృత్తిలో 37 సంవత్సరాల పాటు నిజాయితీగా పనిచేసిన జస్టిస్ అంబటి లక్ష్మణరావు ఆదర్శ ప్రాయులని హై కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కె. జి. శంకర్ పేర్కొన్నారు. గుంటూరు భారతీయ విద్యాభవన్‌లో బొమ్మి డాల శ్రీకృష్ణమూర్తి ఆడిటోరియంలో బుధవారం జస్టిస్ అంబటి లక్ష్మణరావు సంస్మరణ సభ నిర్వహించారు. కె.జి. శంకర్ ప్రసంగిస్తూ జస్టిస్ అంబటి లక్ష్మణరావు వివాదాలకు దూరంగా వృత్తి ధర్మాన్ని నిర్వహించారని కొనియాడారు. పదవీ విరమణ తర్వాత ఏ విధమైన గుర్తింపు కోరుకోకుండా సేవా కార్యక్రమాలలో పాలు పంచుకున్నారన్నారు. శాసన మండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ గత 75 ఏళ్లలో భారత న్యాయవ్యవస్థ స్వర్ణయుగంలో ప్రమాణాలు నెలకొల్పిన న్యాయ మూర్తులలో జస్టిస్ లక్ష్మణరావు ఒకరని ప్రశంసించారు. అత్యున్నత ప్రమాణాలను, నిజాయితీని జస్టిస్ లక్ష్మణరావు కొనసాగించారని పేర్కొన్నారు. పదవీ విరమణ తర్వాత సామాజిక సంస్క రణలు తెచ్చేందుకు లక్ష్మణరావు తోడ్పాటు అందించారని తెలిపారు. పలు సామాజిక కార్య క్రమాలలో 2006 నుండి జస్టిస్ అంబటి లక్ష్మణరావుతో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. వారు ఎన్నికల నిఘా వేదిక ద్వారా పలు సమస్యాత్మక గ్రామా లను సందర్శించి ఓటర్లను చైతన్య పరిచారని తెలిపారు. మద్య నియంత్రణ కమిటీలో చురుకైన పాత్ర పోషించారన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ జస్టిస్ లక్ష్మణరావు సమాజానికి చేసిన సేవలను గుర్తు పెట్టుకుంటూ వారి పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక అంశాలపై స్మారక ఉప న్యాసాలు ఇప్పించాలని కోరారు. ప్రముఖ సేవా తత్పరులు డాక్టర్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ప్రసంగిస్తూ జస్టిస్ అంబటి లక్ష్మణరావు తన జన్మభూమి అయిన వెల్లలూరు గ్రామ అభివృద్ధికి విశిష్ట కృషి చేశారన్నారు. లక్ష్మణరావు కుమా రులు రామ్ పాపారావు, రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పి. రామచంద్ర రాజు, మేకల రవీంద్రబాబు, ఉగ్గిరాల సీతారామయ్య, చక్రపాణి, దాసరి రాము, ఆళ్ల హరి, ఎస్. వి.యస్. లక్ష్మీ నారాయణ, పి. ఉమామహేశ్వరరావు, సోనా వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. సభ ప్రారంభంలో జస్టిస్ అంబటి లక్ష్మణరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

యువజనోత్సవాలకు వర్సిటీ ముస్తాబు

నేటి నుండి మూడ్రోజులపాటు నిర్వహణ

25 కళాశాలల నుండి హాజరు కానున్న విద్యార్థులు

ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం ప్రకటన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల యువజన ఉత్సవాలు ఈనెల 24, 25, 26 తేదీలలో జరగనున్నాయి. ఈ మేరకు వర్సిటీ అధికారులు ఏర్పాట్లు చేశారు. యువజన ఉత్సవాల నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య జీ. సింహాచలం యువజన ఉత్సవాల వివరాలను వెల్లడించారు. యువజన ఉత్సవాలకు వర్సిటీ ముస్తాబు అయిందని పేర్కొన్నారు. మొత్తం 30 ఈవెంట్లలో విద్యార్థులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. యువజన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా వీసి గంగాధరరావు, సీనియర్ రంగస్థలం నటుడు, పారిశ్రామికవేత్త డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొననున్నారని తెలిపారు. ప్రత్యేక అతిధులుగా రెక్టార్ ఆచార్య కె రత్న షీలా మణి, గౌరవ అతిథులుగా ఓ ఎస్ డి రవికుమార్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీలరాణి తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. యువజన ఉత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య ఎస్ మురళీమోహన్ మాట్లాడుతూ యువజన ఉత్సవాలకు వచ్చే విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. వర్సిటీలోని వికాస భవన్, విద్యార్థి కేంద్రం, హిస్టరీ విభాగంలోని సెమినార్ హాల్, ఓపెన్ థియేటర్, బాలమోహన్ దాస్ సెమినార్ హాల్లలో పోటీలు నిర్వహిస్తామన్నారు. యువజన ఉత్సవాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చెన్నైలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ యువజన ఉత్సవాలకు ఎంపిక చేస్తామని మురళీమోహన్ పేర్కొన్నారు. యువజన ఉత్సవాలలో వర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలల విద్యార్థులు భాగస్వాములై తమ ప్రదర్శనలను ప్రదర్శించనున్నారు.

కార్యక్రమాల షెడ్యూల్ వివరాలు

మొదటి రోజు : మ్యూజిక్ విభాగంలో క్లాసికల్ ఇన్స్ట్రుమెంటల్ సోలో, ఫోక్ ఆర్కెస్ట్రా , వెస్ట్రన్ లోకల్ సోలో, గ్రూప్ సాంగ్ పోటీలు, మిమిక్రీ, మైమ్, ఫైన్ ఆర్ట్స్ విభాగంలో స్పాట్ పెయింటింగ్, పోస్టర్ మేకింగ్, క్లాసికల్ డాన్స్ క్విజ్ పోటీలను నిర్వహించనున్నారు.

25న : మ్యూజిక్ విభాగంలో క్లాసికల్ వోకల్ సోలో (హిందుస్తానీ, కర్ణాటక), లైట్ ఓకల్ సోలో, గ్రూప్ సాంగ్స్, డిబేట్, క్విజ్ పోటీలు, ఫైనాన్స్ విభాగంలో కొల్లేజ్, క్లే మోడలింగ్, ఇన్స్టాలేషన్, మెహందీ పోటీలను నిర్వహించనున్నారు.

26న : ఫోక్ ట్రైబల్ డాన్స్ స్కిట్స్ ఎలక్యూషన్ రంగోలి కార్ట బోనింగ్, స్పాట్ ఫోటోగ్రఫీ వంటి పోటీలను నిర్వహించనున్నారు. విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా బిగ్ బాస్ ఫేమ్, హీరో సయ్యద్ సోహెల్ ర్యాన్, బిగ్ బాస్ ఫేమ్ శ్రీ సత్యలు పాల్గొంటారని మురళీ మోహన్ తెలిపారు.

వర్సిటీ బ్యాడ్మింటన్ పురుషుల జట్టుకు కృష్ణవేణి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల బ్యాడ్మింటన్ పోటీలు ఈనెల 20, 21 తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లోని డాక్టర్ ఎల్.బి ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగినది. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన డి. పృథ్వీ సాయి మణికంఠ, బి .సూర్య కిరణ్ లను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ షటిల్ బాడ్మింటన్ జట్టుకి ఎంపిక చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులు ఈ నెల 26 నుండి 29 వరకు ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీలో జరగ బోయే సౌత్ జోన్ ఇంటర్ యూని వర్సిటీ పోటీలలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, పీడీ ఈదర ఆదిబాబు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న నాతాని తదితరులు